# హోంగార్డు కుటుంబాల ధర్నా

- డిమాండ్ల సాధనకు మెరుపు ధర్నా, అరెస్టులు
- రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికక్కడ అడ్డుకున్న పోలీసులు
- ఆఫీసర్లకు వినతి.. చర్చలకు పిలువాలని సీఎంకు వేడుకోలు
- రాష్ట్రంలో అడుగంటిన శాంతిభద్రతలు: హరీశ్‌రావు


ఇందిరాపార్క్ వద్ద హోంగార్డుల కుటుంబసభ్యులను అరెస్టు చేస్తున్న పోలీసులు

హైదరాబాద్, నవంబర్ 2 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై ఆందోళన బాటపట్టిన హోంగార్డులను, వారి కుటుంబ సభ్యులను పోలీసులు నిలువరించే ప్రయత్నం చేశారు. అయినా ఛేదించుకొని హైదరాబాద్ ఇందిరాపార్క్‌కు చేరుకున్న హోంగార్డుల భార్యలను అరెస్టు చేశారు. సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా వివిధ రూపాల్లో నిరసనలు తెలిపేందుకు సిద్ధమైన హోంగార్డులు, హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద మహా ధర్నా చేపట్టేందుకు పిలుపునిచ్చారు. ఈ దశలో రాష్ట్రంలోని అన్ని బస్టాండ్లలో, రైల్వేస్టేషన్లలో హోంగార్డులు, వారి కుటుంబాలు తరలిపోకుండా పోలీసులు మోహరించారు. పోలీస్‌స్టేషన్లు దాటి బయటకు రాకుండా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వేలాది మంది హోంగార్డులు పరేడ్ మైదానాలకే పరిమితమయ్యారు. నవంబర్ 2న తమ డిమాండ్ల సాధనకు హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతామని 'చలో హైదరాబాద్'కు పిలుపునిచ్చారు. వారిని పోలీసులు అడ్డుకోవడంతో, వారి భార్యలే ఆందోళనలకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో శనివారం మధ్యాహ్నం హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద మెరుపు ధర్నా చేపట్టారు. హోంగార్డుల హెచ్చరికలతో అప్పటికే ఇందిరాపార్క్ వద్ద భారీగా మోహరించిన పోలీసులు.. ధర్నా చేసేందుకు వచ్చిన హోంగార్డుల భార్యలను అడ్డుకున్నారు. దీంతో వారంతా 'వియ్ వాంట్ జస్టిస్' అంటూ నినదించారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకొని స్థానిక దోమలగూడ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

### ఎస్పీలు, సీపీలకు వినతిపత్రాలు

ఆందోళనను పోలీసులు జిల్లాల్లోనే అడ్డుకోవడంతో హోంగార్డులు ఆయా కమిషనరేట్ల సీపీలు, జిల్లాల ఎస్పీలకు తమ సమస్యలపై వినతిపత్రాలు అందించారు. తక్షణం తమ సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి న్యాయం చేయాలని వేడుకున్నారు. వెంటనే చర్చలకు పిలిచి సమస్యలు తీర్చాలని వేడుకున్నారు. తమ సంక్షేమం గురించి, జీత భత్యాలు, వేతన సవరణ గురించి పట్టించుకోకపోవడంతోనే ఆందోళనకు సిద్ధమైనట్టు హోంగార్డులు చెప్పారు. నాడు ప్రతిపక్షంలో హోంగార్డులను ఊరించిన కాంగ్రెస్ నేతలు.. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక కనీసం వినతిపత్రాలు కూడా తీసుకునే సమయం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెండింగ్ యూనిఫాం అలవెన్స్‌ను ఇవ్వాలని, ఆర్డర్లీ వ్యవస్థను తొలగించాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని, సాధారణ మరణానికి రూ.5 లక్షల నగదు ఆంధ్రప్రదేశ్‌లో మాదిరిగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2017లో తీసుకొచ్చిన ఎస్పీఏను అమలు చేయాలని, ఆర్డర్ టు సర్వ్ ద్వారా హోంగార్డులను తమ సొంత జిల్లాలకు పంపాలని కోరారు. ఇతర ఉద్యోగులతోపాటు హెల్త్‌కార్డులు ఇవ్వాలని హోంగార్డులు డిమాండ్ చేశారు. హోంగార్డులపై వేధింపులను ఆపాలని కోరారు.

## రేవంత్ పాలన పట్టాలు తప్పింది: హరీశ్‌రావు



'మొన్న టీజీఎస్పీ పోలీసుల భార్యలు రోడ్డెక్కితే.. నేడు హోంగార్డుల భార్యలు రోడ్డెక్కారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని, హక్కులను కాపాడాలని ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా పోలీసుల ఆందోళనలతో శాంతిభద్రతలు అడుగంటాయి.. అని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. హోంమంత్రిగా కూడా ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి పాలన పట్టాలు తప్పిందనడానికి ఇంతకంటే నిదర్శనం ఏముంటుంది?' అంటూ తెలంగాణ సీఎంవోను ట్యాగ్ చేశారు. దీంతో పాటుగా #CongressFailed Telangana అనే హ్యాష్‌ట్యాగ్‌ను జత చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన బాటపట్టిన హోంగార్డుల భార్యలను అదుపులోకి తీసుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణం ప్రభుత్వం పోలీసులు, హోంగార్డుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## • వివాహ రిసెప్షన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ


మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు మనుమడు, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ కుమార్తె మధురిమ-ప్రభాకర్ నర్సింహ వివాహ రిసెప్షన్ శనివారం హైదరాబాద్‌లోని ఐటీసీ కోహినూర్‌లో వైభవంగా జరిగింది. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, తెలంగాణ, ఏపీ హైకోర్టుల న్యాయమూర్తులు, కేంద్ర మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ వినోద్‌కుమార్, సీఎం సతీమణి గీత తదితరులు హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## • ఎక్కడికక్కడ హోంగార్డుల కట్టడి


సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో హోంగార్డును అరెస్టు చేసిన పోలీసులు

*తమ డిమాండ్లను నెరవేర్చుకునేందుకు పోరుబాట పట్టిన హోంగార్డులను ఉన్నతాధికారులు కట్టడి చేశారు. శనివారం తలపెట్టిన 'చలో హైదరాబాద్' కార్యక్రమానికి వెళ్లకుండా ఆరు గంటలకుపైగా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లోనే ఖాళీగా కూర్చోబెట్టారు. నిజామాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో పని చేసే హోంగార్డులు ఆందోళనకు వెళ్లకుండా ఆంక్షలు విధించారు. ఆర్మూర్, బోధన్ డివిజన్లలోనూ హోంగార్డులను రప్పించుకుని మధ్యాహ్నం వరకు కూర్చోబెట్టారు. నల్లగొండ జిల్లాలోని హోంగార్డులకు శనివారం పరేడ్‌కు రావాలని హుకుం జారీ చేశారు. తిరుమలగిరి మండలం కన్నారెడ్డి కుంటతండాకు చెందిన హోంగార్డు భూక్య సోమ్లానాయక్ హైదరాబాద్‌కు బయల్దేరగా తిరుమలగిరి పోలీసులు అరెస్టు చేశారు.*

*- వినాయక్‌నగర్/నీలగిరి*

## మాజీ సైనిక కుటుంబాలకు చేయూత

హైదరాబాద్, నవంబర్ 2 (నమస్తే తెలంగాణ) : మాజీ సైనికులు, అమరులైన సైనిక కుటుంబాలకు మరింత మద్దతుగా నిలవాలని సాయుధ దళాల రాష్ట్ర మేనేజింగ్ కమిటీ నిర్ణయించింది. ఈ మేరకు వివిధ సందర్భాల్లో అందించే సాయాన్ని పెంచింది. సైనికుల కుటుంబాల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని తెలిపింది. కమిటీ చైర్మన్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అధ్యక్షతన 4వ సమావేశం జరిగింది. సమావేశంలో ఐఏఎస్‌లు, సైనిక అధికారులు, సైనిక సంక్షేమ అధికారులు పాల్గొన్నారు. పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

- డిగ్రీ ఫస్టియర్ చదివే మాజీ సైనికుల పిల్లలకు కంప్యూటర్/ల్యాప్‌టాప్‌ల కోసం రూ.40వేలు సాయం
- 25 ఏండ్ల లోపు వయస్సు ఉన్న సైనిక వితంతువులకు రూ.2 లక్షలు
- 25 ఏండ్ల లోపు వయస్సు ఉండి ఇద్దరు పిల్లలు కలిగిన సైనిక వితంతువులకు రూ.3 లక్షలు
- పెండ్లి కాని మాజీ సైనికుడి తల్లిదండ్రులకు రూ.3 లక్షలు
- మాజీ సైనికుల ఆడపిల్లలకు 'కల్యాణ కానుక' సాయం రూ.40వేల నుంచి రూ.50వేలకు పెంపు
- వందశాతం దివ్యాంగులైన సైనికులకు ఆర్థిక సాయం నెలకు రూ.12 వేల నుంచి రూ.15వేలకు పెంపు
- అనాథలైన మాజీ సైనికుల పిల్లలకు ఆర్థిక సాయం నెలకు రూ.5వేలకు పెంపు
- కరీంనగర్, వరంగల్‌లో సైనిక్ భవనాల పునరుద్ధరణకు రూ.40 లక్షలు మంజూరు
- సైనిక సంక్షేమ శాఖ హెల్ప్ లైన్ ఏర్పాటుకు కమిటీ ఆమోదం

# 12 రోజులు డ్యూటీ చేస్తే 2 రోజుల సెలవు ?

- టీజీఎస్పీ కానిస్టేబుళ్ల ముందు అధికారుల ప్రతిపాదన
- నిరసనలు విరమించాలని ఉన్నతాధికారుల సూచన

హైదరాబాద్, నవంబర్ 2 (నమస్తే తెలంగాణ) : బెటాలియన్ కానిస్టేబుళ్లతో టీజీఎస్పీ ఉన్నతాధికారుల చర్చల ప్రక్రియ కొనసాగుతోంది. 26 రోజుల డ్యూటీ తర్వాత 4 రోజులు సెలవు ఇస్తున్న విధానంపై బెటాలియన్ కానిస్టేబుళ్లు, వారి కుటుంబసభ్యులు తీవ్రస్థాయిలో ఆందోళనలు చేపట్టడంతో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు పూనుకున్నట్టు తెలుస్తున్నది. ఈ క్రమంలో 15 రోజుల డ్యూటీ తర్వాత 2 రోజుల సెలవును ఉపయోగించుకునే విధానంలోనూ మార్పు చేసి, 12 రోజుల డ్యూటీ తర్వాత 2రోజులు సెలవు ఇచ్చే విషయాన్ని పరిశీలిస్తున్నట్టు సమాచారం. ఈ మేరకు టీజీఎస్పీ బెటాలియన్ ఉన్నతాధికారులు కానిస్టేబుళ్ల నాయకుల ముందు ప్రతిపాదనలు పెట్టినట్టు విశ్వసనీయంగా తెలిసింది. అత్యవసరం అనుకుంటే 1 సీఎల్, హెల్త్ ఎమర్జెన్సీ అయితే 1 ఈఎల్ పెట్టుకునే వెసులుబాటు కల్పించే అంశాన్ని పరిశీలిస్తున్నట్టు ఓ ఉన్నతాధికారి చెప్పారు.

### 'ఏక్ పోలీసు'పై అధ్యయనం చేయండి

'ఏక్ పోలీసు' విధానంపై స్టడీ చేయాలని కానిస్టేబుళ్లకు ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఏయే రాష్ట్రాల్లో ఏక్ పోలీసు అమలు చేస్తున్నారు? అక్కడ ఉన్న నిబంధనలు ఏంటి? క్షుణ్ణంగా అధ్యయనం చేసి, తెలంగాణలో అమలు చేయాల్సిన పరిస్థితులపై ప్రతిపాదనలు ఇవ్వాలని సూచిస్తున్నారు.

### మళ్లీ ఆందోళన చేయరని గ్యారెంటీ ఏంటి?

ఇక 3-5 ఏండ్లు ఒకే చోట పోస్టింగ్ కావాలంటే ఇచ్చేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని, కానీ జిల్లాల సరిహద్దుల్లో డ్యూటీలు వేస్తే అక్కడ విధులు నిర్వర్తించేందుకు సిద్ధంగా ఉంటారా? అని చర్చల్లో అధికారులు కానిస్టేబుళ్లను ప్రశ్నిస్తున్నారు. మళ్లీ అక్కణ్నుంచి సిటీ పరిధుల్లోకి బదిలీ చేయాలంటూ మరో ఆందోళన చేయరనే గ్యారెంటీ ఏంటని అడుగుతున్నట్టు తెలిసింది. ఇప్పటికే నెలలో రికార్డెడ్ పర్మిషన్ 4 రోజులు ఇస్తుండగా, కొందరు ఆర్ఐలకు డబ్బులిచ్చి 6-10 రోజులు సెలవులు పెడుతున్నట్టు తెలిసిందని చెప్పారు.

### ఇలాగైతే వ్యవస్థ ఏమైపోతుంది?

బెటాలియన్ కానిస్టేబుళ్లను స్ఫూర్తిగా తీసుకుని సివిల్ వాళ్లు, వాళ్లను చూసి ఏఆర్ వాళ్లు ఆందోళనల బాటపడితే పోలీసు వ్యవస్థకు, ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందనే ఉద్దేశంతోనే బెటాలియన్ కానిస్టేబుళ్లపై వేటు వేసినట్టు అధికారులు కానిస్టేబుళ్లకు చెబుతున్నారు. ఉద్యోగం చేయడం నచ్చకపోతే వెంటనే రాజీనామా చేసి వెళ్లాలి కానీ ఆందోళనలు చేస్తూ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తే ఎలా? అని ఉన్నతాధికారులు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా వాట్సాప్ గ్రూపుల్లో ఎవరో రెచ్చగొడితే ఆందోళనలు చేయడం వల్ల ఎలాంటి ఉపయోగం లేదని అంటున్నారు.

## అమీర్ రహీల్‌కు హైకోర్టులో చుక్కెదురు

హైదరాబాద్, నవంబర్ 2 (నమస్తే తెలంగాణ): జూబ్లీహిల్స్ రోడ్డు ప్రమాదం కేసులో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు అమీర్ రహీల్‌కు చుక్కెదురైంది. ఈ కేసులో తదుపరి దర్యాప్తునకు అనుమతిస్తూ కింది కోర్టు ఉత్తర్వులపై ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఈ పిటిషన్‌పై శనివారం జరిగిన విచారణలో పిటిషనర్ తరపున న్యాయవాది వెంకటరమణ వాదన వినిపిస్తూ.. కింది కోర్టులో విచారణ మొదలై, సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేస్తున్న దశలో దర్యాప్తునకు అనుమతించడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. కేసులో నిందితుడైన అఫ్నాన్ అహ్మద్‌కు నోటీసు ఇచ్చిన పోలీసులు.. పిటిషనర్‌కు నోటీసు ఇవ్వలేదని తెలిపారు. ప్రభుత్వం తరపు న్యాయవాది వాదిస్తూ.. గతంలో ఈ కేసు దర్యాప్తు లోపభూయిష్టంగా ఉందని డీసీపీ నివేదిక ఆధారంగా తదుపరి దర్యాప్తునకు ఆదేశించారని, కింది కోర్టు చట్టబద్ధంగానే ఉత్తర్వులిచ్చిందని తెలిపారు. దీనిపై జస్టిస్ సుజన స్పందిస్తూ.. పోలీసులు దర్యాప్తు కొనసాగించవచ్చని, దీనికి ముందు నిందితుల వాదన వినాలన్న నిబంధన లేదని తెలిపారు. అమీర్ రహీల్ పిటిషన్‌ను కొట్టివేశారు.

వాణిజ్య



# యాపిల్ చేతికి ఇంటెల్?

### చిప్ తయారీ దిగ్గజాన్ని దక్కించుకునే రేసులో సామ్‌సంగ్ కూడా..

క్యాలిఫోర్నియా, నవంబర్ 2: ప్రపంచ టెక్నాలజీ రంగంలో మరో భారీ డీల్‌కు సంకేతాలొస్తున్నాయి. ఐఫోన్ తయారీదారు యాపిల్ సంస్థ చేతికి.. చిప్ తయారీ దిగ్గజం ఇంటెల్ రాబోతున్నదన్న వార్తలు గట్టిగా వినిపిస్తున్నాయిప్పుడు. అయితే ఈ రేసులో ఈ రెండు క్యాలిఫోర్నియా ఆధారిత కంపెనీల నడుమ దక్షిణ కొరియా టెక్నాలజీ దిగ్గజం సామ్‌సంగ్ కూడా వస్తున్నట్టు చెప్తున్నారు. ఇంటెల్‌ను హస్తగతం చేసుకొనేందుకు యాపిల్‌తోపాటు సామ్‌సంగ్ సైతం తీవ్రంగానే ప్రయత్నిస్తున్నట్టు సమాచారం.

### ఇదీ సంగతి..

చిప్ తయారీలో ప్రపంచాన్ని శాసించిన ఇంటెల్.. ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నది. అయితే ఈ సమయంలోనే ఈ టేకోవర్ వార్తలు వస్తుండటం ఇప్పుడు ప్రాధాన్యతను సంతరించుకుంటున్నది. ఒకప్పటితో పోల్చితే మార్కెట్‌లో నేడు ఇంటెల్‌కు గట్టి పోటీనే ఎదురవుతున్నది. దీంతో లాభాలు అంతకంతకూ పడిపోతున్నాయి. సామ్‌సంగ్, క్వాల్‌కామ్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, భారత్ ఎలక్ట్రానిక్స్, క్రాంప్టన్ గ్రీవ్స్, టాటా ఎల్క్సీ, ఎన్విదియా, బ్రాడ్‌కామ్ తదితర కంపెనీలు చిప్ తయారీలో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. ఇక సంప్రదాయ చిప్‌లతో పోల్చితే కృత్రిమ మేధస్సు (ఏఐ) చిప్స్ అభివృద్ధిలో వెనుకబడటం కూడా ఇంటెల్‌కు కొంత ప్రతికూలంగా మారింది.

### పీకల్లోతు కష్టాల్లో..

ప్రస్తుతం ఇంటెల్ మార్కెట్ విలువ 100 బిలియన్ డాలర్లలోపే. 2021 ఫిబ్రవరిలో సంస్థ సీఈవోగా ప్యాట్ గ్లెసింగర్ బాధ్యతలు తీసుకున్న దగ్గర్నుంచి ఇంటెల్ షేర్ విలువ 60 శాతం పడిపోవడం గమనార్హం. ఇక వేతన భారం తగ్గించుకొనేందుకు ఈ ఏడాది 17వేల మందికిపైగా ఉద్యోగులను సంస్థ తొలగించడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతున్నది. గత నెల 31న ప్రకటించిన ఆర్థిక ఫలితాల ప్రకారం జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో ఇంటెల్ నష్టం 16.6 బిలియన్ డాలర్లు. 56 ఏండ్ల కంపెనీ చరిత్రలో ఇంత నష్టం ఎప్పుడూ వాటిల్లలేదు. ప్రస్తుత ఏఐ బూమ్‌ను ఇంటెల్ అందిపుచ్చుకోకపోవడం కూడా దెబ్బతీసింది. ఎన్విదియా ఇప్పుడు ఏఐ చిప్ తయారీలో రారాజు. ప్రపంచంలోని అత్యంత విలువైన సంస్థల్లో ఒకటిగా కూడా ఉన్నది. కానీ ఒకప్పుడు సెమీకండక్టర్ సూపర్‌పవర్‌గా ఉన్న ఇంటెల్ మాత్రం కళావిహీనంగా మారిపోతున్నది. ఆధునిక టెక్నాలజీలను అందుకోలేక, సంప్రదాయ చిప్ తయారీకి డిమాండ్ లేక నష్టపోతున్నది.

### యాపిల్-ఇంటెల్ డీల్?

2019లో ఇంటెల్ మోడెమ్ విభాగాన్ని యాపిల్ సొంతం చేసుకున్నది. అయితే కేవలం ఇంటెల్‌కు చెందిన మోడెమ్ డివిజన్‌ను మాత్రమే కాదు.. మొత్తంగా ఇంటెల్‌నే యాపిల్ చేజిక్కించుకున్నదన్న వదంతులూ వస్తుండటం గమనార్హం. అయితే ఇవి కేవలం ఊహాగానాలు మాత్రమేనని చెప్తున్నవారూ ఉన్నారు. యాపిల్ శక్తివంతమైన మ్యాక్ ల్యాప్‌టాప్‌లకు ఇంటెల్ చిప్‌లనే వాడేవారు. అయితే 2020 నుంచి యాపిల్ తమ సొంత సిలికాన్ చిప్‌లను వినియోగిస్తున్నది. దీంతో ఇంటెల్ మొత్తాన్ని యాపిల్ కొనలేదని అంటున్నారు. సిలికాన్ చిప్స్.. ఏఆర్ఎం ఆర్కిటెక్చర్ ఆధారంగా పనిచేస్తాయి. ఐఫోన్, ఐప్యాడ్, యాపిల్ టీవీ, యాపిల్ వాచ్, ఎయిర్‌పాడ్స్, ఎయిర్‌ట్యాగ్, హోమ్‌పాడ్, యాపిల్ విజన్ ప్రో తదితర ఉత్పత్తులన్నింటిలోనూ సిలికాన్ చిప్స్‌నే వాడుతున్నారు.

## ఏసీఐ-ఏపీఏసీ, మిడిల్ ఈస్ట్ చీఫ్‌గా ఎస్‌జీకే కిశోర్

ముంబై, నవంబర్ 2: జీఎమ్మార్ గ్రూప్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఎస్‌జీకే కిశోర్.. ప్రపంచ విమానాశ్రయ నిర్వాహకుల అత్యున్నత సంఘం ఎయిర్‌పోర్ట్ కౌన్సిల్ ఇంటర్నేషనల్ (ఏసీఐ)లోని ఏపీఏసీ, మిడిల్ ఈస్ట్ విభాగాల నూతన అధ్యక్షుడిగా నియమితులయ్యారు. వచ్చే ఏడాది జనవరి 1 నుంచి ఈ నియామకం అమల్లోకి వస్తుందని శనివారం జీఎమ్మార్ గ్రూప్ ఓ ప్రకటనలో తెలియజేసింది. హాంకాంగ్ ప్రధాన కేంద్రంగా ఈ ఆసియా పసిఫిక్, మిడిల్ ఈస్ట్ ఏసీఐ విభాగం నడుస్తున్నది. ప్రస్తుతం కిశోర్ జీఎమ్మార్ ఎయిర్‌పోర్ట్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్న విషయం తెలిసిందే.

# ఇందిరమ్మ ఇంటికి | అప్పు చేయాల్సిందే!

› మొదటిపేజీ తరువాయి...

చేసి ఇందిరమ్మ ఇల్లు మంజూరుచేస్తాం' అని గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పదేపదే చెప్తున్నారు. శనివారం సచివాలయంలో నిర్వహించిన మీడియా చిట్‌చాట్‌లోనూ ఇదే విషయం మరోసారి చెప్పారు. కనీసం 400 చదరపు అడుగుల్లో (45 చదరపు గజాలు) నిర్మాణం ఉండాలని, ఒక వంటగది, మరుగుదొడ్డి కచ్చితంగా ఉండాలని పేర్కొన్నారు. అయితే ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం విషయంలో మాత్రం మెలిక పెట్టారు. లబ్ధిదారులు మొదట పునాదుల నిర్మించుకోవాలని, నిర్మించిన తర్వాత మొదటి విడత కింద రూ.లక్ష సాయం చేస్తామని తెలిపారు. ఇక్కడే పథకం అమలుపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

### పేదలకు అప్పు పుట్టేదెట్లా?

సాధారణంగా 45 చదరపు గజాల విస్తీర్ణంలో ఒక హాలు, ఒక వంటగది, మరుగుదొడ్డి నిర్మించడానికి పునాదుల వరకు పూర్తిచేయాలన్నా కనీసం రూ.లక్ష ఖర్చవుతుంది. భూమి చదును చేయడం మొదలు పునాదులు పూర్తయ్యే వరకు కనీసం రూ.లక్ష వరకు పెట్టుబడి పెట్టాల్సి వస్తుంది. రేకుల షెడ్లు, గుడిసెల్లో జీవించేవారు పునాదుల దాకా నిర్మించుకునేందుకు రూ.లక్ష ఎక్కడి నుంచి వస్తాయని ప్రశ్నిస్తున్నారు. కుటుంబం మొత్తం పనిచేసినా వారి రోజువారీ జీవనమే కష్టంగా గడుస్తుందని గుర్తు చేస్తున్నారు. వారికి కనీసం రూ.లక్ష అప్పు పుట్టే పరిస్థితి కూడా ఉండదంటున్నారు.

### ఇల్లు పూర్తయ్యేదాకా అప్పులే

పునాదుల వరకు పూర్తయిన తర్వాత రూ.లక్ష, గోడల వరకు పూర్తయితే రూ.1.25 లక్షలు, స్లాబ్ వేసిన తర్వాత రూ.1.75 లక్షలు, మొత్తం ఇల్లు పూర్తయిన తర్వాత రూ.లక్ష ఇస్తామని చెప్పారు. అంటే.. ప్రతి దశలో అప్పులు తెచ్చి, ప్రభుత్వం ఇచ్చిన తర్వాత తిరిగి కట్టుకోవాల్సి ఉంటుంది. ఇలా ఇల్లు పూర్తయ్యేదాకా అప్పులు తెచ్చుకోవాల్సిందే. పైగా ప్రతి దశలో అప్పు కొంత పెరుగుతుంది. మొత్తంగా ఇంటి నిర్మాణం పూర్తయ్యేనాటికి ప్రభుత్వం ఇచ్చే సాయం పోను ఆ కుటుంబంపై ఎంతో కొంత అప్పుల భారం పడుతుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. గతంలో ఇందిరమ్మ ఇల్లు పథకం అమలైనప్పుడు సైతం నిరుపేదలకు ఇదే పరిస్థితి ఎదురైందని గుర్తు చేస్తున్నారు. ఈ భారం భరించలేనివారు, అప్పులు పుట్టనివారు మధ్యలోనే నిర్మాణాలను వదిలేశారని గుర్తు చేస్తున్నారు. 'మేం ఇల్లు మంజూరు చేశాం, కానీ లబ్ధిదారులే వినియోగించుకోలేదు' అని ప్రకటన ఇచ్చి చేతులు దులుపుకొనే ప్రయత్నమే అని సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.

### కేటాయింపులేనా.. ఖర్చు చేస్తారా?

ఇందిరమ్మ ఇండ్లు మొదటి దశకు రూ.28 వేల కోట్ల వరకు ఖర్చయ్యే అవకాశం ఉన్నదని మంత్రి పొంగులేటి చెప్పారు. బడ్జెట్‌లో రూ.7,740 కోట్లు కేటాయించినట్టు చెప్పారు. ఆర్థిక సంవత్సరం సగం పూర్తయినా ఇప్పటివరకు ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. ఈ నెల 5, 6 తేదీల్లో లబ్ధిదారుల ఎంపిక మొదలుపెడతామని, 15 రోజుల్లో పూర్తి చేసి లబ్ధిదారుల జాబితా విడుదల చేస్తామని అంటున్నారు. అంటే నవంబర్ పూర్తవుతుంది. ఆ తర్వాత డిసెంబర్ నుంచి ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలింది నాలుగు నెలలే. ఇంత తక్కువ సమయంలోనే ప్రభుత్వం రూ.7,740 కోట్లు ఎలా ఖర్చు చేస్తుందని సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. కొంత మందికి మాత్రమే ఈ పథకంతో లబ్ధి కలుగుతుందని చెప్తున్నారు.

## ఏడాదిలో మరో మూడు కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్లు

హైదరాబాద్, నవంబర్ 2 (నమస్తే తెలంగాణ) : సింగరేణి సంస్థ పరిధిలోని కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ (సీహెచ్‌పీ)ల సామర్థ్యాన్ని 80 మిలియన్ టన్నుల నుంచి 100 మిలియన్ టన్నులకు పెంచాలని, ఏడాదిలో మరో మూడు సీహెచ్‌పీలను ప్రారంభించాలని సింగరేణి సీఎండీ ఎన్ బలరాం అధికారులను ఆదేశించారు. శనివారం సింగరేణిభవన్ నుంచి సీహెచ్‌పీలు, యంత్రాల పనితీరుపై ఆయన సమీక్షించారు. ఇప్పటి వరకు 11 సీహెచ్‌పీలుండగా, 5 మిలియన్ టన్నుల సామర్థ్యంతో రామగుండంలోని జీడీకే -6 సీహెచ్‌పీ, 6 మిలియన్ టన్నుల సామర్థ్యంతో కొత్తగూడెం వీకే, 2 మిలియన్ టన్నుల సామర్థ్యంతో మందమర్రిలో కొత్త సీహెచ్‌పీలను నిర్మిస్తున్నట్టు సీఎండీ తెలిపారు. సంస్థ యంత్రాలతోనే రెండు లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్‌ను తొలగించాలని చెప్పారు. యంత్రాలను రోజుకు 13-14 గంటలు కాకుండా 20 గంటల వరకు వినియోగించాలని సూచించారు.

## 7 నుంచి ఫైర్ సేఫ్టీపై జాతీయ సెమినార్

- రెండ్రోజుల సెమినార్‌కు 300 మంది ప్రముఖుల హాజరు
- అగ్నిమాపక ఉత్పత్తుల ప్రదర్శన
- ఎఫ్‌ఈఎస్‌ఏ అధ్యక్షుడు శ్రీనివాస్

హైదరాబాద్, నవంబర్ 2 (నమస్తే తెలంగాణ) : హైదరాబాద్‌లోని మాదాపూర్ హెచ్ఐసీసీలో ఫైర్ అండ్ సెక్యూరిటీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌ఎస్‌ఏఐ) ఆధ్వర్యంలో ఈ నెల 7,8న ఫైర్, ఎలక్ట్రికల్, సెక్యూరిటీ అండ్ అటోమేషన్ (ఎఫ్‌ఈఎస్‌ఏ)పై జాతీయ సెమినార్ నిర్వహించనున్నట్టు ఎఫ్‌ఎస్‌ఏఐ జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్ వల్లూరి పేర్కొన్నారు. గ్రీన్‌ల్యాండ్స్‌లోని హోటల్‌ప్లాజాలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎఫ్‌ఎస్‌ఏఐ దేశవ్యాప్తంగా అగ్నిభద్రత, జీవరక్షణ, ఆస్తుల పరిరక్షణ, నష్టనివారణ చర్యలపై 22 ఏండ్లుగా సేవలందిస్తున్నట్టు గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా 25 చాప్టర్స్‌లో 10వేల మంది సభ్యులున్నట్టు తెలిపారు. ఆగ్నేయాసియాలో ఫార్మాస్యూటికల్ కంపెనీలకు హైదరాబాద్ కేంద్రంగా ఉందని, ఇటీవల పరిశ్రమల్లో అనేక అగ్ని ప్రమాదాలు చోటుచేసుకుంటున్నందున ఈ సెమినార్‌ను నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

## ముగిసిన కళాఉత్సవ్ -2024


హైదరాబాద్, నవంబర్ 2 (నమస్తే తెలంగాణ) : పాఠశాల విద్యాశాఖ, సమగ్రశిక్ష ఆధ్వర్యంలో నిర్వహించిన కళా ఉత్సవ్ -24 రాష్ట్రస్థాయి వేడుకలు శనివారంతో ముగిశాయి. ఇన్‌స్ట్రుమెంటల్ మ్యూజిక్, స్టోరీ టెల్లింగ్, థియేటర్ ఆర్ట్స్ విభాగాల్లో పోటీలను నిర్వహించారు. ఇన్‌స్ట్రుమెంటల్ మ్యూజిక్‌లో ఎన్ అమిత్‌రాజ్ (నిజామాబాద్), స్టోరీ టెల్లింగ్‌లో ఎస్ అర్షిత (మెదక్), థియేటర్‌లో ఎన్ వైశాలి బృందం (పెద్దపల్లి), ఒకల్ మ్యూజిక్‌లో చక్రిక బృందం (భద్రాద్రి కొత్తగూడెం) జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాయి. కార్యక్రమంలో సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజీవ్, వెంకటస్వామి, జావేద్, తాజ్‌బాబు, కమల్‌సింగ్, ప్రశాంత్‌కుమార్ పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల చావులకు సర్కారే కారణం

- మృతుల కుటుంబాలకు ఉద్యోగాలివ్వాలి
- డ్రైవర్లకు ఏటా 12 వేలిస్తామని మోసం
- ఎల్లుండి ఆటో డ్రైవర్ల మహాధర్నా
- ఆటో యూనియన్ జేఏసీ నాయకులు

హైదరాబాద్ సిటీబ్యూరో, నవంబర్ 2 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలకు రేవంత్ సర్కారే కారణమని ఆటో యూనియన్ జేఏసీ నేతలు విమర్శించారు. హైదరాబాద్‌లో శనివారం జరిగిన మీడియా సమావేశంలో జేఏసీ నేతలు వెంకటేశ్ (ఏఐటీయూసీ), మారయ్య (బీఆర్‌టీయూ), సత్తిరెడ్డి (టీపీడీయూ) మాట్లాడారు. కాంగ్రెస్ సర్కార్‌కు చిత్తశుద్ధి ఉంటే చనిపోయిన ఆటో డ్రైవర్ కుటుంబాల్లో ఒకరికి చొప్పున ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. ఏటా రూ.12 వేలు ఇస్తామని సర్కారు మోసం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. తమ డిమాండ్ల పరిష్కారం కోసం ఈనెల 5న హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద మహాధర్నాకు రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఆటో డ్రైవర్లకు ఏటా రూ.12,000 ఇవ్వాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలని, ఆటో మీటర్ చార్జీలు పెంచాలని, ఓలా, ఉబర్‌తో నడిపే టూవీలర్లను నిషేధించాలని, ఉచిత బస్సు వల్ల నష్టపోయిన డ్రైవర్లను ఆదుకోవాలని డిమాండు చేశారు. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు పెట్టినా ఆటో డ్రైవర్ల మహాధర్నాను నిర్వహిస్తామని జేఏసీ నాయకులు వారు స్పష్టం చేశారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనలు కొనసాగిస్తూనే ఉంటామని హెచ్చరించారు.


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఆటో యూనియన్ జేఏసీ నాయకులు వెంకటేశ్, మారయ్య, సత్తిరెడ్డి


RAMAKRISHNA GLITTERATI - ABIDS
VENKATARAMANA PADMAVATHI - KACHIGUDA
TARAKARAMA 70MM - KACHIGUDA
SRISAIRAJA MUSHEERABAD | METRO 70MM BAHADURPURA | MEGHA DILSUKHNAGAR
AMB CINEMAS GACHIBOWLI | PRASADS MULTIPLEX NTR GARDENS
PVR INOX: CYBERBAD INORBIT MALL - MADHAPUR | SUJANA FORUM PRISTAGE MALL - KPHB | ICON HI-TECH - MADHAPUR | IRRUM MANZIL | NEXT GALLERIA MALL - PANJAGUTTA | MUSARAMBAGH | CENTRAL MALL - PANJAGUTTA | PRESTON PRIME - GACHIBOWLI | ATRIUM MALL - GACHIBOWLI | R.K.COMPLEX - BANJARAHILLS | PRISM MALL - GACHIBOWLI | GVK ONE - BANJARAHILLS | MP MALL - KACHIGUDA | GSM MALL - MIYAPUR | ASHOKA ONE MALL - KUKATPALLY | SATTVA NECKLACE MALL - KAVADIGUDA
Cinépolis: LULU MALL - KUKATPALLY | MANTRA MALL - ATTAPUR | CCPL - MALKAJGIRI | SUDHA - SHALIBANDA | DSL VIRTUE MALL - UPPAL
ASIAN CINEMAS: MCUBE | CINESQUARE | RADHIKA MJR SQUARE | CINEPLANET | SHIVA GANGA | CINEMART | SHA SHEHANSHA | GPR |
JP CINEMAS | LAXMIKALA CINEPRIDE | MUKTA A2 SENSATION CINEMA | SWAPNA - KATEDAN
AAA CINEMAS AMEERPET | APARNA - NALLAGANDLA | TIVOLI
MIRAJ CINEMAS: SHALINI SHIVANI - DILSUKHNAGAR | GEETA - CHANDANAGAR | CINETOWN - MIYAPUR | CENTRAL MALL - BALANAGAR | RAGHAVENDRA - MALKAJGIRI
BVK VIJAYALAXMI | AMR MALL - MOULALI
SKYMALL | PLATINUM GACHIBOWLI AMEERPET